ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

మల్లారెడ్డి గెలుపునకు శ్రేణులు కృషి చేయాలి

ఘట్‌కేసర్,అక్టోబర్16: మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని నియోజకవర్గం బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డి సూచించారు. సోమవారం ఘట్‌కేసర్‌లో మున్సిపాలిటీ బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశం చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మల్లారెడ్డి భారీ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బూత్‌కమిటీలప్రతినిధులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

శామీర్‌పేట, అక్టోబర్ 16 : 33-11కేవీ కొల్తూర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ మల్లన్న కట్ట అగ్రికల్చర్ ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో కొల్తూర్ వ్యవసాయ క్షేత్రాలకు మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

నేరస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మతిన్,సీఐ సీతారాం

జవహర్‌నగర్, అక్టోబర్ 16: భారత ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం సూచించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో ప్రమేయం ఉన్న 8మందిని సోమవారం కాప్రా తహసీల్దార్ మతిన్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు. తహసీల్దార్, సీఐ నేరస్తులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్‌కుమార్‌యాదవ్, పోలీసులు పాల్గొన్నారు.

సాయి ధరణి ఫేజ్-2 కాలనీ అధ్యక్షుడిగా విష్ణువర్ధన్ రెడ్డి

నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న సాయి ధరణి ఫేజ-2 కాలనీ నూతన కమిటీ సభ్యులు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 16: నాగారం పట్టణంలోని సాయి ధరణి ఫేజ్-2 కాలనీ అధ్యక్షుడిగా విష్ణువర్ధన్‌రెడ్డిని నియమితులైయ్యారు. కాలనీలో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఐ.రమేశ్, కోశాధికారిగా నాగేంద్ర, జాయింట్ సెక్రటరీగా సుధీర్‌రెడ్డి, సభ్యులుగా శ్రీనివాస్, శ్రీహరి, రామాంజనేయులును ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి మర్యాదకపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించారు.కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు.

శాస్త్రీయ ఆవిష్కరణలకు కృత్రిమ మేధస్సు అత్యంత కీలకం

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16: శాస్త్రీయ ఆవిష్కరణలకు కృత్రిమ మేధస్సు అత్యంత కీలకమని అనురాగ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. మండల పరిధి అనురాగ్ యూనివర్శిటీలో స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు శాస్త్రవేత్తల, అధ్యాపకుల, రీసెర్చ్ స్కాలర్‌కు పరస్పర విజ్ఞాన మార్పిడికి మంచి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఏఐ సహకారంతో డ్రగ్ డిస్కవరీ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు బీజం పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లింగయ్య, కన్వీనర్ వసుధ, కో కన్వీనర్ కృష్ణ ప్రసాద్, సునంద్, అధ్యాపకులు సయ్యద్, నవీన్, ఫరానా, మౌనిక, రాముడు తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు.

శామీర్‌పేటలో పటాకులు కాల్చి సంబురాలు చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు

అనంతారం గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్ నర్సింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, వార్డు సభ్యులు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

శామీర్‌పేట, అక్టోబర్ 16: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని కైవసం చేసుకుంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుదర్శన్, మల్లేశ్ గౌడ్ అన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చామకూర మల్లారెడ్డికి టికెట్ కేటాయించి,బీఫామ్ ఇవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి పేల్చి సంబురాలు నిర్వహించారు. ప్రజాదరణ పొందుతున్న బీఆర్ఎస్ మేనిఫెస్టోను విడుదల చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, అనంతారం, కేశ్వాపూర్, ఉద్దెమర్రి, జగ్గంగూడ తదితర గ్రామాల్లో క్షీరాభిషేకాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, ఆంజనేయులు, అవరాధరవీందర్‌రెడ్డి, ఇస్తారి, కో ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు మురళీగౌడ్, చాంద్‌పాషా, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం మెచ్చి పార్టీలోకి చేరికలు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు
- పార్టీ మరింత శక్తివంతమైందన్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ మహిళా కార్యకర్తలు

దుండిగల్,అక్టోబర్ 16: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల మార్గనిర్దేశనంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వేలకోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశామని, భవిష్యత్‌లోనూ మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతవిజయం సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మల్లేశ్, అంజి, సాయికిరణ్, రాణాప్రతాప్, సురేశ్, నరేశ్, భరత్ కుమార్, శ్రవణ్, కిట్టు లతో పాటు బీఆర్ఎస్ నేతలు కస్తూరిబాల్‌రాజు, కమలాకర్, రషీద్‌బేగ్, నవాబ్, సింగారం మల్లేశ్, మూసాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గాజులరామారం డివిజన్, చంద్రగిరినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ షబ్బీర్, సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ జాకీర్, సుజీత్, సయ్యద్ నూరీ, సయ్యద్ ఫార్జాద్ బీ తదితరులు స్థానిక నాయకులు ఊర్మిల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఇబ్రహీం, అబేద్, మసూద్, దుల్లప్ప, దిలీప్, వెంకటేశ్, ఇమ్రాన్, తెలంగాణసాయి, లక్ష్మన్, నగేశ్, జునైద్, మహిళానేతలు పార్వతి, మంజుల, రాధాభాయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు..

గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ సమక్షంలో, స్థానిక నేతలు సాయిబాబా, నయీం, మామ్మిల ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కిశోర్‌యాదవ్, దుర్గప్రసాద్, సాయికుమార్, కురుమూర్తి, ఫజల్, షోయబ్, వెంకటేశ్ యాదవ్‌తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్‌లో కాంగ్రెస్ మైనార్టీ నేతలు..

కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన కుత్బుల్లాపూర్ నియోజరకవర్గం కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ సిరాజ్ తన అనుచరులు ఎండీ, గౌసుద్దీన్, జలీల్, శౌరీ రాజ్‌తో పాటు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్ సమక్షంలో చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన కార్యకర్తలు,నేతలకు ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టీ.లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, పుప్పాల భాస్కర్, అబ్దుల్ ఖధీర్, రషీద్‌బేగ్, మక్సూద్ ఆలీ, బాలు నేత, తేజాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరినగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్

రంగారెడ్డినగర్ డివిజన్,గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్‌కు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ఇంటి వద్ద నుంచే ఓటేసేందుకు వృద్ధులకు అవకాశం

కుత్బుల్లాపూర్,అక్టోబర్16: 80 ఏండ్లు నిండిన వృద్ధులతో పాటు 40 శాతం పైగా దివ్యాంగులకు నేరుగా వారి ఇండ్లలో నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు సూచించారు. దీనిలో భాగంగా సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఈఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు, ఏఆర్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌మాదిరిగా వృద్ధులకు, దివ్యాంగుల నుండి పూరించుకొని నేరుగా వాటి ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు కావాల్సిన నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆఓఓ నాగమణి, ఏఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిభందనలపై సూపర్‌వైజర్లకు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సైదులు,